సంపుటి 22 సంచిక 97 డిసెంబర్ 2016

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**

$$p(n) = \frac{1}{2\pi\sqrt{2}} \sum_{k=1}^{v} A_k(n)\sqrt{k} \cdot \frac{d}{dn}\left(\frac{1}{\sqrt{n-\frac{1}{24}}} \exp\left[\frac{\pi}{k}\sqrt{\frac{2}{3}\left(n-\frac{1}{24}\right)}\right]\right)$$



$$\text{where} \quad A_k(n) = \sum_{0\le m<k,\ (m,k)=1} e^{\pi i (s(m,k) - 2nm/k)}$$

# Vahini

Newsletter of Telugu Association Inc., Sydney published in

***Telugu***,

The second largest language spoken in India

## విషయ సూచిక

తొలి పలుకు – ప్రియ జూలూరు ........................................................................................ 3

సెక్రెటరీ రిపోర్ట్ – వాణి మోటమర్రి ......................................................................................... 4

### కథలు

వేగం – అలవికాని వేగం – సారథి మోటమర్రి ................................................................... 5

ఆణి ముత్యాలు – వెంకట లక్ష్మి మలపాక ...................................................................... 6

కర్ణాటక సంగీతం – రాజాధిరాజులు – గిరిధర్ తిరుమలై ................................................... 7

తెర వెనుక కథ – భారతి పరసు ................................................................................ 12

దీపావళి సంబరాలు నివేదిక ....................................................................................... 19

క్యాలెండర్ ........................................................................................................... 22

### రాజ భాష

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల......................................................................... 18

డిసెంబర్ నెల ప్రత్యేక దినములు

25 క్రిస్మస్ 26 బాక్సింగ్ డే

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some feely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org


| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| ప్రియ జూలూరు | - | అపర్ణ సుసర్ల |

## తొలిపలుకు

HSC పరీక్షల తరవాత పిల్లలకి పెద్దలకి ఆట విడుపే. అందరూ సెలవుల కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. క్రిస్టమస్ హడావిడితో సిడ్నీ నగరం సుందరంగా ముస్తాబవుతోంది. మరొక సంవత్సరానికి ముగింపు మొదలవబోతోంది.

ఈ నెల నేను ఎంచుకున్న ముఖచిత్రం మీలో చాలామంది గుర్తు పట్టే ఉంటారని భావిస్తున్నాను. డిసెంబర్ 22న 1887 సంవత్సరంలో జన్మించిన ఇతనిని ప్రపంచమంతా ఈ సంవత్సరం ఈయన జీవితచరిత్ర ఆధారంగా నిర్మించిన చిత్రం ‘ *The Man Who Knew Infinity’* విడుదల ద్వారా మరొకసారి గుర్తు చేసుకుంది. **శ్రీనివాస రామానుజన్** అయ్యంగార్ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. పదమూడు సంవత్సరాల వయసులోనే త్రికోణమితి (trigonometry) ఔపోసన పట్టడమే కాకుండా తన సొంతంగా సిద్ధాంతాలు కూడా రూపొందించడం ప్రారంభించాడు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో పరిశోధనలు చేసారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆయన 1920, ఏప్రిల్ 26న పరమపదించాడు. శుద్ధ గణితంలో నంబర్ థియరీలోని ఇతని పరిశోధనలు, స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనల వంటి ఆధునిక విషయాలలో ఉపయోగ పడుతూ ఉన్నాయి. రామానుజన్ చివరిదశలో మ్యాక్-తీటా ఫంక్షన్స్ పై చేసిన పరిశోధనలు చాలా ప్రసిద్ధమైనవి. ఆయన ప్రతిపాదించిన కొన్ని అంశాలు కొన్ని ఇప్పటికీ అపరిష్కృతం గానే ఉండటం విశేషం.

వాహిని పాఠకులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు. వేసవి సెలవులు అందరూ ఆనందంగా జరుపుకుంటారని ఆకాంక్షిస్తున్నాము.

- **మీ ప్రియ జూలూరు**

### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి 0413 362 797


వైస్ ప్రెసిడెంట్: మధు బైరెడ్డి 0425 209 397


సెక్రెటరీ: వాణీ మోటమర్రి 0418 184 111


ట్రెసరర్: శ్రీని పిల్లమఱ్ఱి 0452 025 666


కమిటీ మెంబర్: లక్ష్మి దంతుర్తి 0425 922 259


కమిటీ మెంబర్: రమేష్ మన్నె 0401 507 409


కమిటీ మెంబర్: సుబ్బారావు ఇమ్మాన్ని 0433 604 435

### సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి 0430 002 130


వాహిని ఎడిటర్: ప్రియ జూలూరు 0403 110 772


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్ మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్ శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల 0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్ - రవి సీతంరాజు

### UIA మెంబర్స్

ప్రస్తుతం ఖాళీ

ప్రస్తుతం ఖాళీ

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్ రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Hope you all are getting ready for holiday season now that most of the School and University students have successfully completed their exams.

November was a busy month for us and you. As you have heard and seen, Deepavali Sambaralu-2016 event is a great success. With Approx. 700 people in attendance, it was the first ever Grand Deepavali Event in the history of STA. Though the program started a bit late due to various reasons, our local and overseas artists performed beyond the expectations and made it up to the audience.

On 26th November'16, Sydney Telugu Seniors (STS) Team under the able guidance of Dr. Ravi Seethamraju, have organized another successful event. Ms. Linda Myring from Dept. of Human Services gave a Presentation on "Age Pensions and Choices". Linda is quite knowledgeable with the topic and had an engaging conversation with audience.

Before the year end, we have planned another event with Telugu Schools Convener Sri. Mallik Rachakonda to celebrate the Telugu Badi Annual Day. This is a combined event for all 4 schools & scheduled to take place on 11th Dec'16 @ South Strathfield Public School from 2 to 5pm. We will publish more details on this event in our next edition of Vahini.

Until we meet again, Wish you all a Safe and Happy Holiday Season,

With Best Regards,

Vani Motamarri

Secretary - Telugu Association Inc. Sydney

E: Secretary@sydneytelugu.org

M: 0418 184 111

# వేగం.. అలవికాని వేగం

రచన : సారధి మోటమర్రి

వేగం వేగం అలవికాని వేగం
మానవ జీవితంలో చొరబడింది –
ఊపిరి తీయనీయని వేగం
మనసులో స్థిమిత దోచేసింది ...

పరుగు పరుగు ఓపలేని పరుగు
మన జీవనలో నిత్యమైనది –
నీ పరుగు నీదే – నా పరుగు నాదే
ఏ పరుగు నిలకడ ఇవ్వనంది ...

మనిషి కోసం.. సాటి మనసు కోసం
వేదన- చింతన చేసింది ...
నీ వేదన నీదే – నా వేదన నాదే
ఏ వేదన మనసును మార్చనంది ...

పోటీ పోటీ ఎల్లల్లేని పోటీ
నిన్ను నన్ను ముందుకు నెడుతుంది
నీ ఆట నీది.. నా ఆట నాది
ఏ ఆట నడవడిక నేర్పకుంది ...

పరుగులో.. వేదనలో.. ఆటలో
జీవన వేదం మరుగయ్యింది –
నీ నీడనుంచే పరుగని తెలియకున్నది
ఓ క్షణమాగితే? చరిత ఆగదా?
(Written: Jul, 2015)




Source: http://www.athleticsweekly.com/featured/usain-bolt-wins-record-third-olympic-100m-gold-rio-48936




Source: http://www.cricbuzz.com/cricket-news/2316/bitter-australia-india-test-leaves-sour-taste-media



France captain Zinedine Zidane, sent off for headbutting Marco Materazzi late in Sunday's World Cup final loss to Italy

# ఆణి ముత్యాలు

*సేకరణ : **శ్రీమతి వెంకట లక్ష్మి మలపాక***

**'విప్రాణాం భూషణం వేదః'**

విప్రులకు అలంకారము వేదము.

**'సర్వేషాం భూషణం ధర్మః'**

అందరకూ అలంకారము ధర్మము.

**'భూషణానాం భూషణం సవినయా విద్యా'**

అలంకారములలోకెల్ల అలంకారము వినయముతో కూడిన విద్య'

**'అపరాధానురూపో దండః'**

నేరము ననుసరించి శిక్ష

**'కథానురూపం ప్రతివచనమ్'**

మాటకు తగినట్లు సమాధానము

**'విభావానురూపం ఆభరణమ్'**

సంపదకు తగిన ఆభరణములు

**'కులానురూపం వృత్తమ్'**

వంశమర్యాదకు తగిన ప్రవర్తన

ॐ

# సంగీతం – రాజాధిరాజులు

*రచన : డాక్టర్ గిరిధర్ తిరుమలై*

ఇంతటి వరకు మన శీర్షికలతో మన కర్ణాటక సంగీతం లోని త్రిమూర్తములు గురించి తెల్సుసుకున్నాము. ఈ శీర్షికలో 'king amongst composers' and 'composer of amongst kings' గురించి కొద్దిగా తెలుసుకుందాము.

మహారాజ స్వాతి తిరుణాల్ (1813 - 1846) మరియు మైసూర్ మహారాజులైనటువంటి శ్రీ జయచామరాజేంద్ర ఒడెయ్యర్ (18/07/1919 - 23/09/1974) పేరుప్రఖ్యాతులు గాంచిన మహారాజులు మాత్రమే కాక వీరిరువురు కర్ణాటక సంగీతానికి ఎన్నెనో మహత్తరమైన రచనలను అందించారు. వారి ఆస్థానములలో ఎందరెందరో కవులను, రచయితలను పోషించడమే కాక అటువంటి పండితులకు ఎంతెంతో ప్రోత్సాహం ఇచ్చినట్లుగా మనకు చరిత్ర చెబుతుంది. ఈ ఇరువురు రాజుల style and approach చాలా చాలా వేర్వేరు గ వున్నాయి. మైసూర్ మహారాజు - శ్రీ జయచామా రాజేంద్ర వోడేయార్ గారు అందాజుగా 108 కృతులను సంస్కృత భాషలో ను మరి స్వాతి తిరుణాల్ మహారాజు గారు మలయాళం, సంస్కృతం లో రచించారు. వీరిరువురిలో మైసూర్ మహారాజు గారి కృతులు నేర్చుకోవడం కొద్దిగా challenging గ ఉంటుంది. ఈ ఇరువురిలో ఒక గొప్పదనం మేమిటంటే ఈ ఇరువురు unique and rare రాగాలలో కృతులను రచించారు. మైసూర్ మహారాజు unique and rare కాకండా ఆయన all types of తాళాలలో కూడా రచించారు.

మరి మీలో కొందరికి ఒక ధర్మ సందేహం వచ్చి ఉండ వచ్చు - రాజులు మరి రాజ్యం ఏలకుండా, సంగీతం లో కాలం గడిపితే మరి రాజ్య ప్రజల గతి ఏమిటా అని. దీనికి ఎన్నెన్నో జవాబులున్నాయి - అందులో నాకు తెలిసిన సమాధానం ఏమిటంటే, రాజు ఆస్థానంలో ఎందరెందరో మహా కవి పుంగవులు, రచయితలూ వుండే వారు. అదే విధంగా ఈ పై చెప్పిన రాజుల ఆస్థానంలో ఎందరెందరో వాగ్గేయ కారులుండే వారు. మంచి మంచి రచనలను మహారాజుల వారి ఆధ్వర్యం లో ఈ గొప్ప వాగేయకారులు వ్రాసేవారట.

మైసూర్ మహారాజుల వారి - శ్రీ జయచామా రాజేంద్ర వడయార్ - రచనల వల్ల మనకు బాగా తెలియడమేమిటంటే, ఆయన శ్రీదేవి ఉపాసకులు, సంస్కృత భాష ఆయనకు మహా ఇష్టం అని. శ్రీ వడయార్ గారి రచనలు 94 నుండి 108 మనకు ఈ రోజుకు గూడ ప్రచురణ లో వున్నాయి. ఆయన రచనలు కర్ణాటక సంగీతం లో ఒక మహా గొప్ప






వాగ్గేయకారులైనటువంటి శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి రచనలకు అతి సమీపంలో - in tersm of structure, use of Sanskrit language - వున్నాయి. ఒకందుకు చూస్తే, ఆయన దీక్షితుల వారి రచనలు mimic ( and NOT copy) చేశారనే చెప్పవచ్చు. ఐతే - this is a very BIG but - వోడేయార్ మహారాజు లాగ దీక్షితుల వారి శైలి ఎవ్వరు చేయలేక పొయ్యారు. ఆయన కొత్త రాగాలు, క్లిష్టమైన తాళాలతో రచించడమే కాక, రాగం పేర్లను కూడా - దీక్షితుల వారి లాగ - మహారాజు ఆయన రచనలలో imbed చేసి, ఆయన రచనలను ఏ రాగం లో పాడాలనేదాన్ని స్థిరపరిచారు. ఆయన రచనలలో సంస్కృత భాష గొప్పదనం కూడా మనకు మంకు తెలుస్తుంది - అంత్యప్రాస , ద్వితీయాక్షర ప్రాస మొదలైనవి. ఆయన రచనలు నేర్చుకోవడం - ఒకందుకు చెప్పాలంటే - దీక్షితుల వారి రచనల కన్నా క్లిష్టం కాకపోయినాకూడా, ఆయన రచనలు re-produce చెయ్యడాన్నికి చాలా చాలా challenging & pleasurable experience గాను ఉంటాయి. మహారాజ వడయార్ గురించి ఈ సైట్ లో - http://musicinfoguide.blogspot.com.au/2007/08/jayachamaraja-wodeyar-1919-1974.html - చాలా విషయాలున్నాయి. నిజానికి ఆయన రచించి కృతులా/కీర్తనలు కొన్ని చాలా చాలా rare రాగాలలో ఉండడం వలన ఈ రోజుకు కూడా ఆ rare రాగాలు పలుకుబడితో వున్నాయి.

మైసూర్ మహారాజు గారి రచనలలో కొన్నిసుప్రసిద్ధి గాంచిన రచనలు - చింతయ సదా ( సింధు రామక్రియ రాగం లో), సరస్వతి భగవతి ( హంసవినోదిని రాగం లో), శ్రీ రంగనాథ పాహిమాం ( కల్యాణ వసంత్ రాగం లో), కామాక్షి పాహిమాం ( శివ కాంభోజి రాగం లో) .... మొదలైనవి. మీకు మహారాజ జయచామరాజేంద్ర వడయార్ గారి రచనలలో పటుత్వం, గొప్పదనం, ఆ majestic nature తెలుసుకోవాలనుకుంటే, దయచేసి ఈ web site visit చెయ్యండి

https://www.youtube.com/watch?v=yscv2CeOE6Q

https://www.youtube.com/watch?v=HxqLTheF1tM

స్వాతి తిరుణాల్ మహారాజుల వారు దాదాపు 382 - 400 రచనలను మనకు అంద జేశారు. ఆయన రచనలు తెలుగు, మలయాళం, సంస్కృతము, హిందీ భాషలలో వున్నాయి. ఆయన రచనలలో - భావయామి రఘు రామం, శంకరాభారం రాగం లో అట తాళ వర్ణం ( చలమేల జేసెవురా), ధనశ్రీ రాగం లో తిల్లానా - ప్రపంచం లో పేరు ప్రఖ్యాతలు పొందాయి. ఆయన రచానలు నేర్చు కోవడం కొంత తేలిక గానే వుంటాయని చెప్పవచ్చు - అంటే శాస్త్రీయంగ కర్ణాటక సంగీతం నేర్చుకున్న వారికి/నేర్చుకుంటున్న వారికి. http://www.swathithirunal.in/life.htm లో మీకు స్వాతి తిరుణాల్ గారిని గురించి ఎంతెంతో తెలుసుకో గలరు. స్వాతి తిరుణాల్ మహారాజుల వారు దాదాపు 382 - 400 రచనలను మనకు అంద చేసారు. ఆయన రచనలు తెలుగు, మలయాళం, సంస్కృతము, హిందీ భాషలలో వున్నాయి. ఆయన రచనలలో - భావయామి రఘు రామం, శంకరాభారం రాగం లో అట తాళ వర్ణం ( చలమేల జేసెవురా), ధనశ్రీ రాగం లో తిల్లానా -

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

ప్రపంచం లో పేరు ప్రఖ్యాతలు పొందాయి. ఆయన రచానలు నేర్చు కోవడం కొంత తేలిక గానే  వుంటాయని చెప్పవచ్చు - అంటే శాస్త్రీయంగ కర్ణాటక సంగీతం నేర్చుకున్న వారికి/నేర్చుకుంటున్న వారికి.

http://www.swathithirunal.in/life.htm  వెబ్సైట్లో మీకు స్వాతి తిరుణాల్ గారిని గురించి ఎంతెంతో తెలుసుకో గలరు. ఆయన కీర్తనలు, పాదములు, స్వరజతులు, తిల్లానా ,వర్ణాలు, శ్లోకములు, ఉత్సవ ప్రభందాలు, ఖయాల్  ఇలా ఎన్నెన్నో రచనలు ప్రోత్సహించారు - ఆయన ఆస్థానం లో వున్న కవిపుంగవులతో.  స్వాతి తిరుణాల్ మహారాజుల వారు దాదాపు 382 - 400 రచనలను మనకు అండ జేశారు. ఆయన రచనలు తెలుగు, మలయాళం, సంస్కృతము, హిందీ  భాషలలో వున్నాయి. ఆయన రచనలలో  - భావయామి రఘు రామం, శంకరాభారం రాగం లో అట తాళ వర్ణం ( చలమేల జేసేఽవురా), ధనశ్రీ రాగం లో తిల్లానా  - ప్రపంచం లో పేరు ప్ర్యకాతులు పొందాయి. ఆయన రచానలు నేర్చు కోవడం కొంత తేలిక గానే  వుంటాయని చెప్పవచ్చు - అంటే శాస్త్రీయంగ కర్ణాటక సంగీతం నేర్చుకున్న వారికి/నేర్చుకుంటున్న వారికి. http://www.swathithirunal.in/life.htm లో మీకు స్వాతి తిరుణాల్ గారిని గురించి ఎంతెంతో తెలుసుకో గలరు. ఆయన కీర్తనలు, పాదములు, స్వరజతులు, తిల్లానా ,వర్ణాలు, శ్లోకములు, ఉత్సవ ప్రభందాలు, ఖయాల్  ఇలా ఎన్నెన్నో రచనలు ప్రోత్సహిచారు - ఆయన ఆస్థానం లో వున్న కవిపుంగవులతో.  ఆయన రచననలో 'పద్మనాభ' ముద్ర మనకు గోచరమా అవుతుంది. నవరాత్రి రోజులలో ఆయన మనకు అందించిన నవరాత్రి కృతులు ( 9 కృతులు) ఈ రోజులలో కూడా ప్రపంచం నాలు మూల నవరాత్రి రోజులలో ఎందరెందరో సభలలో పాడుకుంటారు.



ఈ మన సిడ్నీ నగరం లో కూడా ప్రతి ఏటా స్వాతి తిరుణాల్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ వస్తున్నారు - కర్ణాటక సంగీత ప్రియులు, సంగీత రసికులు . ఈ జయంతి ఉత్సవం ప్రతి ఏటా 1 రోజు జరుగు తుంది. కేరళ సాంప్రదాయాలు మనకు కొన్ని ఈ జయంతి ద్వారా తెలుసుకుంటాము ( ఉదాహరణకు కేరళ పద్ధతి అయినటువంటి - తాళ్లపొల్లి). ఆ రోజు స్వాతి తిరుణాల్ గారి రచనలు మనము వినగలము.

http://www.swathithirunal.in/linkfiles.htm

http://www.swathithirunal.in

ఇలా మీకు World wide web ద్వారా గాని , లేక మీకు తెలిసిన గురువుల ద్వారా గాని ఎన్నెన్నో విషయాలు తెలుసుకోవచ్చు.

ఇప్పటికి సెలవు.

Belhaven Manor
a function lounge
82 Station Street,
Wentworthville-2145
Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683
e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au




Oliver Hume is one of Australia's most reputable residential property funds and real estate services groups. For over 60 years, we have helped countless owner-occupiers and investors achieve their property and investment goals. Our rigorous property research process takes the guesswork out of buying property. By analysing the history, demographics and emerging trends in the market, we provide you with the knowledge and insight to make the best property investment decisions.

LAND FROM $135,000* AT EYNESBURY!

EXCLUSIVE to Sydney Telugu Members $5,000 off the sale price!

Hurry this offer won't last long,

call Nick today to find out more at 03 9684 8175

email eynesbury@oliverhume.com.au

web www.eynesbury.com.au

# <u>శ్రీరామ రాజ్యం లో బాలకాండ (కిష్కిందకాండ) - తెర వెనుక కథ</u>

*కూర్పు : భారతి పరసు*

మా strathfield south తెలుగు బడి పిల్లల తో, STA దీపావళి ఫంక్షన్ కోసం 5th Nov 2016 న శ్రీరామ రాజ్యం నృత్య నాటిక వేయించాము. ఈ ప్రాక్టీస్ మరియు ప్రిపరేషన్ సమయాల్లో తెర వెనుక సంగతులు కొన్ని మా స్నేహితురాలు వాణి గారికి చెపితే, ఆవిడ వాహినికి రాయరాదా, అందరు చదివి హాయిగా నవ్వుకుంటారు అని ప్రోత్సహించారు. అప్పుడు తాళ పత్రాలు etc అన్ని వెతికేసి, ఒహో నేను కవయిత్రి మొల్ల ను కాదు అని గ్రహించి, పేపరు పెన్ను పట్టుకుని బరబరా బోలెడు పేజీలు రాసేసాను . తరువాత మన వాహిని సంపాదకురాలు మా ఫ్రెండ్ ప్రియకు ఫోన్ చేశా. తను నాకేం తెలుసు వంకాయ పులుసు etc చెప్పాక, టైపు చేసి పుంపు, వేస్తా అన్నది. ఎందులో టైపు చెయ్యొచ్చో కూడా చెప్పేసింది. ఇది తెర వెనుక కథ వెనుక కథ . హాయిగా నవ్వుకోవటానికి అని రాసింది కాబట్టి, అలానే నవ్వుకోండి మరి.

STA క్రొత్త EC ఏర్పడ్డాక, మీ బడి పిల్లలతో 5 నిముషాలు ఏమైనా చేయించండి దీపావళి ఫంక్షన్ కోసం అన్నారు. ఓఎస్, సరే అనేసాము, తరువాత మా parents మీటింగ్ లో ఏమి చేయిద్దాం అని discuss చేసాం. పాటలు, డాన్సులు, నాటకం, స్కిట్స్ ఇలా అబ్బో బోలెడు ఐడియాస్ వచ్చేసాయి. దీపావళికి సంబందించినది అయితే బాగుంటుంది అనిపించింది. తరువాత ఒక రోజు రేఖ గారు శ్రీ రామ రాజ్యం లో జగదానందకారక పాట అన్నారు. సత్య గారు దీపావళి టపాసులు కూడా పెట్టండి అన్నారు. ఇది బాగుంటుంది అని ఆ రోజు వున్న volunteers, టీచర్లు అనుకున్నాం. సత్య గారు అప్పటికప్పుడు ఇంటికి వెళ్లి ప్రొజెక్టర్ తెచ్చి ఆ పాట వేసి చూపారు పిల్లలకు. అలాగే ఏమి పాత్రలు పెట్టొచ్చో అన్ని లిస్ట్ రాసుకున్నాం. ఆ లిస్ట్ చదివి పిల్లలనే పాత్రలు ఎంచుకోమన్నాం.



## నృత్య నాటికలో పాలుపంచుకున్న చిన్నారుల వివరాలు

| చిన్నారి పేరు | పోషించిన పాత్ర |
|---|---|
| అవనిక రెడ్డి కందల | పుర జనులలో ఒకరు |
| చరణ్ దీప్ రెడ్డి సుంగల | సామంత రాజు |
| చిన్మయీ కేమిశెట్టి | నర్తకి |
| దిష బలమూరి | మాండవి (భరతుని భార్య) |
| హాసిని ఉత్తరాల | ఊర్మిళ (లక్ష్మణుని భార్య) |
| జైసూర్య సుఖవాసి | పుర జనులలో ఒకరు |
| జయ ఆదిత్య వల్లభోజు | సేనాధిపతి |
| కీర్తన పెద్దిభొట్ల | కౌసల్య |
| లాస్య కంటమనేని | సుమిత్ర |
| మాన్విత గుత్తికొండ | నర్తకి |
| మహిక బేతి | పూర్ణకుంభం పట్టుకున్న యువతి |
| మౌనిక రావు ఆకుల | పుర జనులలో ఒకరు |
| నంద కార్తీక్ కేమిశెట్టి | సామంత రాజు |
| నందిక సూరంపల్లి | నర్తకి |
| నిఖిల్ రావు ఆకుల | పూర్ణకుంభం పట్టుకున్న యువకుడు |
| ప్రణవి పరసు | కైకేయి |
| సమన్వి రెడ్డి కటంగురు | నర్తకి |
| సందీప్ వేదాంతం | సేనాధిపతి |
| సంకేత్ దేవతి | వసిష్టుడు |
| షణ్ముఖ్ డొక్కా | లక్ష్మణుడు |
| శరణ్ ఉత్తరాల | హనుమంతుడు |
| శ్రావ్య డొక్కా | సీత |
| శ్రీకర్ దంతుర్తి | రాముడు |
| సూరజ్ దత్త గోటేటి | భరతుడు |
| వర్ష శాలిని వల్లభోజు | శ్రుతకీర్తి (శత్రుఘ్నుని భార్య) |
| వికాస్ బొలిసెట్టి | శత్రుఘ్నుడు |




దీప్తి టీచర్ అసలు వీళ్లకు ఏమి అర్థం అయిందో చూద్దాం అని, ఇది ఏమి స్టోరీ & ఇందులో ఎవరు వున్నారు అని అడిగారు మా వానర సైన్యాన్ని. ఎంత మంది చేతులు ఎత్తారో చెప్పేద్దామని. సరే చిట్టి మేధ కు chance ఇచ్చాము, మరి అంతకుముందే అలిగింది వేరే దానికి ఛాన్స్ ఇవ్వలేదు అని. చాలా serious గా కృష్ణుడు అని చెప్పింది. పోనిలే atleast ఇంకో అవతారమే కదా చెప్పింది, రాముడు మరియు కృష్ణుడు Blue colour లోనే వుంటారు, ఈ పురాణాలూ రాసిన వాళ్ళు పిల్ల లు confuse అవుతారు అని ఆలోచన లేక same colour పెట్టేసారు అనేసుకుని, చప్పట్లు కొట్టేసాము.

ఇంకా లిస్ట్ లోని పాత్రాలు పేర్లు చదివాము. సీత పాత్ర ఒక్క అమ్మాయే interest చూపింది. కానీ మా చక్కని ఒద్దికైన సీతమ్మ , ఆ పాత్రకు బాగా సరిపోయింది. మా రాముడు మరి కృష్ణుడే, ఏమో భీముడు కూడా, ప్రోగ్రాం అవగానే తొడ కొట్టి మరీ స్టేజి దిగాడుగా. ఇంకా హనుమంతుడుగా అందరు చిన్న అబ్బాయిలు చేస్తాం అని, సరే అని ఇద్దరిని అనుకున్నాం. హనుమాన్ 1, హనుమాన్ 2 అన్నాం. దానికి మా ప్రసన్న టీచర్, ఇదేమి చోద్యం, ఎంత modern రామాయణం అయినా ఇద్దరు హనుమంతులేమిటి నా మొహం అని, ఒకళ్ళు హనుమ, ఇంకొకళ్ళు సుగ్రీవుడు అన్నారు. బాగు బాగు, చప్పట్లు చప్పట్లు అన్నాం. మా అమ్మాయి నేనే కైకేయిని అన్నది, అదేంటో దానికి అలా నచ్చింది. ఇంకా తన ఇద్దరు ఫ్రెండ్స్ మేము other two mothers అనేసారు. ఇంకా కొంత మంది అబ్బాయిలను బుజ్జగించి ఋషి 1, ఋషి 2 చేసాం. అదేనండి వశిష్ఠుడు, విశ్వామిత్రుడు (ఏమో విశ్వామిత్రుడు అప్పుడు అక్కడ రాముడి తో వున్నాడో లేడో, మరి మాకు 34 మంది పిల్లలు వున్నారు పాత్రలకు). చివరికి ఒక ఋషి వశిష్ఠుడు మాత్రమే వున్నాడు, అలాగే సుగ్రీవుడు పాత్ర కూడా లేదు ఫైనల్ గా . కొంత మంది పిల్లలు drop అయ్యారు కదా. ఒక్క set గడ్డాలు, మీసాలు, గద, తోక etc.., తో సరిపోయింది అన్నమాట .

ఇంకా రాముడు brothers, సీత sisters ఎంచేసుకోమ్మని, చిన్న పిల్లలను (వాళ్ళు అంతా రాముడు, సీత పాత్రలకు రెడీ అన్నారు పాపం, కానీ మాకే ధైర్యం చాలలా) dancers , సామంత రాజులూ, సేనాధిపతులు అలా చేస్తారా అని పెట్టాం. 4 సామంత రాజులూ, 6 డాన్సర్స్ తో మొదలు పెట్టి, ఇద్దరు చొప్పున తగ్గారు మళ్ళా.

డాన్సర్స్ కు దీపాలు ఇచ్చాము ప్రాక్టీస్ లో, చిన్న అమ్మాయిలు అంతా అది చూసి డాన్సర్స్ గా ఉంటామని. సేనాధిపతులకు కత్తులు ఇచ్చాము , ప్లాస్టిక్ వే లెండి, ఇంట్లో పిల్లలు ఆడుకునేవి, చిన్న అబ్బాయిలు అంతా సేనాధిపతులుగా చేస్తాం అని. చివరకు సామంత రాజులూ, సేనాధిపతులు ఇద్దరికీ కత్తులు ఇచ్చి తృప్తి పరిచాం. ఇప్పుడు హనుమాన్ నాకు ఏమి ఆయుధాలు లేవు, ఆ బుజం మీద పెట్టుకునే round one with handle ఉంటేనే అన్నాడు, అదేనండి గద. హనుమాన్, ఇద్దరు సేనాధిపతులు ముగ్గురు సమావేశమై, చివరకు కత్తులతో సేనాధిపతులు, గదతో హనుమాన్ OK అని మమ్మల్ని ఆదుకున్నారు.

మొత్తం మూడు ప్రాక్టీసులు చేసాము, అందులో ఒకటి dress rehearsal, అదీ దీపావళి రోజున. పాపం పండుగ అయినా అందరూ పిల్లలకు costumes వేసి తీసుకువచ్చారు. మేము almost 10 మందిమి కలసి, అందరు parents

సహకారంతో మా వానర సైన్యంతో రామ రాజ్యం నాటకం ఆడాము Strathfield South Public School మైదానం లో, ఎంత ఆనందదాయకం.

మా స్క్రిప్ట్ రైటర్ రేఖ గారు, సునీత గారి తో కలసి మొదలు పెడితే, మళ్లా రేఖ గారు, నేను, సరిత గారు కలసి ఏ min /sec దగ్గర ఆ ఘట్టం మొదలు అవ్వాలో, end అవ్వాలో వివరం గా ప్లాన్ చేసుకున్నాం. ఏ పాత్రలకు ఏమి బట్టలు, accessories , ఏమి అద్దెకు తేవాలి, ఏవి వున్నాయి అన్నీ list చేసి parents కు పంపాము. ఈ ప్రాక్టీస్ టైమ్స్ మా కుటుంబాలను దగ్గర చేసి, ఒకరి గురించి ఇంకొకరు తెలుసుకునే అవకాశం కలిగించాయి. అందరం మా దగ్గర వున్న ఈ నాటకంకు కావలసిని ఐటమ్స్ ఇచ్చి పుచ్చుకున్నాం.

ప్రాక్టీస్ సమయం లో పిల్లలు ఆకలి అని, దాహం అని, బ్రేక్ ఎప్పుడు అని అడిగేవాళ్ళు. తీరా బ్రేక్ ఇచ్చాక చూస్తే కత్తి యుద్ధాలు, బాణాలతో ఆటలు, బొమ్మ టపాకాయలతో, దండలు, ఒకటేమిటి ఏమి కనిపిస్తే దానితో కిష్కిందకాండ ప్రదర్శిచేవాళ్ళు. ప్రాక్టీస్ అవగానే అన్ని లెక్క పెట్టుకుని తట్ట బుట్ట సర్దుకుని ఇంటికి వెళ్ళేవాళ్ళం. ఈ నెల రోజులు మా 26 మంది పిల్లల కుటుంబాలు రామ రాజ్యం గురించే తలచుకొని తలచుకొని, బాగా పుణ్యం మూటగట్టుకుని ఉంటామనుకుంటున్నాను.

సునీత గారు, దీప్తి టీచర్ డాన్స్ పిల్లలకు నేర్పితే, రేఖ గారు, సరిత గారు, ప్రసన్న టీచర్ మిగతా పిల్లలకు సీన్స్ వివరించి, ఎలా చేయాలో నేర్పారు. నేనేమో కాస్త హడావుడి పడుతూ, అడిగినా అడగక పోయినా సలహాలు ఇచ్చేస్తూ, మరీ బలాదూర్ గా కనిపించకుండా ఎలాగో మేనేజ్ చేసేసాను. మొదటి ప్రాక్టీస్ కు సీత రాలేదు. నేను సీత లాగా ప్రాక్టీస్ లో పాల్గొన్నాను (మరి ఖాళీగా వున్నది నేనొక్కదాన్నే). రాముడి తో కలిపి తల్లులకి నమస్కారాలు పెడుతుంటే, పిల్లలంతా ఒకటే హడావుడి, నవ్వులు, కొంటె పిల్లలు వీడియోలు తీయటం జరిగింది.

ఒక సేనాధిపతికి విసనకర్ర ఇచ్చాము, సీత రాములకు విసరమని, కానీ దానికంటే తనకే విసురుకొనేవాడు. మేము అలా కాదు నువ్వు సీత రాములకు విసరాలి అని చెప్పి చెప్పి, చివరకు ప్రోగ్రాం అయిపోయాక కూడా స్టేజి మీద విసురుతూనే వున్నాడు.

తల్లుల పాత్రలు ముగ్గురు ఏడుపు ముఖాలు పెట్టారు ప్రాక్టీస్ లో, ఏమంటే దుఃఖభరిత సీన్ అన్నారు. కాదమ్మా, రాముడు తిరిగి వచ్చాడు కదా, ఇది సంతోష సమయం అని వాళ్ళకి చెప్పి వొప్పించేసరికి మా పనైపోయింది. పిల్లలు అందరూ ముందర హల్లులు దిద్దేసుకొని, అచ్చులు అప్పచెప్పేసి మరీ ప్రాక్టీస్ కు వచ్చేసేవారు. ప్రోగ్రాం తరువాత రోజు ఆదివారం తెలుగు బడికి కూడా 70% హాజరు అయ్యారు మా బంగారు బాలలు. రేఖ గారికి, నాకు బొమ్మ టపాసులు ఎలా చేయాలో, సైనికులకు తలపాగాలు ఎలా చేయాలో బాగా వచ్చేసింది. పార్టుటైమ్ జాబ్ గానో, హాబీ గానో పనికొస్తుంది.


మొదటి ప్రాక్టీస్ రోజు మా శ్రుతకీర్తి ఒక భేషైన ఆలోచన చేసి, మమ్మల్ని మా పాత్రల పేర్లతో పిలవండి అని చెప్పింది. పక్కనే వున్న పిల్లలు పెద్దలు ఓఎస్ అనేసాం . ఆరకంగా ఈ గడుగ్గాయిలు అందరికి రామాయణం లో పాత్రలు పరిచయం అయ్యాయి. ప్రోగ్రాం ముందు రోజు మా హనుమంతుడికి వొంట్లో బాగాలేదు. అప్పటికప్పుడు మూడు పాత్రలు మార్చి చెయ్యాలి అని ప్లాన్ చేసాము, కానీ ఆరోజు ప్రొద్దున హనుమాన్ I am back అని అనౌన్స్ చేసేసరికి, తూచ్ నిన్న చెప్పినవి మర్చిపోండి, ఎవరి ఒరిజినల్ పాత్రలు వాళ్ళవే అని చెప్పేశాం.

ప్రోగ్రాం ముందు ఒక సామంతరాజు, రాముడికి ఇవ్వాల్సిన బహుమతి కనపడలేదు. అంతా వెతికాము, నాకు తీసి ఇచ్చిన గుర్తు. చివరకు కొంతమంది పెద్ద పిల్లలను పంపితే, ఎక్కడో మూలలో కత్తి యుద్ధం చేస్తూ ఆడుకుంటున్న మా సామంతరాజు పట్టి తెచ్చారు. ఎక్కడరా నీ gift అంటే, స్వామికి ఇచ్చాను అన్నాడు. తీరా తీసుకెళ్లి చూపించమంటే, ఆ ట్రీ స్టేజి మీద వినాయకుడి విగ్రహం ముందు వుంది.

అలా కత్తులు, కటార్లు, డోలు, డొక్కులు అన్ని ఇచ్చి 26 మంది మా వానర సేనను స్టేజి ఎక్కించి శ్రీరామరాజ్యం నృత్య నాటకం బ్రమ్మాండంగా శభాష్ అనేలా ఆడేసాము. బాపు గారు చూస్తే, ఔరా ఈ పాటకు ఇలా కూడా నటించొచ్చా అనుకునే విధంగా అన్నమాట. మరి అందుకే standing ovation ఇచ్చారు సభికులందరూ మా చిన్నారుల చిరు ప్రయత్నానికి.

STA వాళ్ళు మాకు ఉగాది ప్రోగామ్ వరుకు బ్రేక్ ఇచ్చారు, ఇంకో వెరైటీ ప్రోగ్రాం తో రమ్మనమని. లేకపోతే మా తెలుగు బడి Parent WA గ్రూప్ నుంచి నన్ను తీసేయటమో, లేకపోతే నా ఫోన్ నెంబర్ reject list లో పెట్టటమో చేస్తారు మా వాళ్ళు. మీ అందరు మా రామరాజ్యం తెర వెనుక ప్రసహనాన్ని చదివి ఆనదించారని ఆశిస్తూ, సెలవు.

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

# సంస్కృతం నేర్చుకుందాం

## ॥ ప్రతిదినం సుభాషితం ॥

*సేకరణ : నాగజ్యోతి లొల్ల*

**ఆత్మనః పరితోషాయ కవేః కావ్యం తథాపి తత్ ।**

**స్వామినో దేహలీదీపసమం అన్యోపకారకమ్ ॥**

**The poetry of poets is always for their own satisfaction; however, like the light on the porch of the master's house, it is also beneficial to others. (Light from the porch illuminates the inside as well as the outside of a house.)**

| | | | |
|---|---|---|---|
| ఆత్మన్ | self | దేహలి | doorstep |
| పరితోష | satisfaction | దీప | light |
| కవి | poet | సమ | similar |
| కావ్య | poetry | అన్య | other |
| స్వామి | master | ఉపకార | favour |

**ఈక్షణం ద్విగుణం ప్రోక్తాం భాషణస్యేతి వేధసా ।**

**అక్షిణి ద్వే మనుష్యాణాం జింహ్వా త్వైకేవ నిర్మితా ॥**

**Seeing is given twice as much importance as speaking by Brahma. Man has two eyes, however, only one tongue was created.**

| | | | |
|---|---|---|---|
| ఈక్షణ | seeing | అక్షి | eye |
| ద్విగుణ | twice | ద్వే | two |
| ప్రోక్త (ప్ర + ఉక్త) | said | జింహ్వా | tongue |
| భాషణ | speaking | నిర్మిత | created |
| వేధస్ | brahmA | | |

## Deepawali Celebrations November 2016

No program is successful and complete without the support of various teams, sponsors and most importantly, the audience. Through this article, I would like to acknowledge each and every one of them. Before jumping into the lengthy list of acknowledgements, let me briefly mention couple of programs which involved our local talent. Most of these participants took STA stage for the first time. We have talked about our overseas artists – Rajendra Prasad garu, Parijatha Badripur garu and Praveen Kumar Koppolu garu in my previous report and other articles in the Nov Issue of Vahini.

- Bhakthi Geetham by Chy Meghana & Smt. Vinoda Kuchi on Lord Siva to mark Karteeka masam.

- Jagadananda Karaka Song from Sri Rama Rajyam – Dance Drama by Strathfield South Telugu School. Thanks to the Teachers, parent volunteers who undertook the marathon task of bringing 26 kids with colourful dresses and props for a 5 minute performance. Please read separate article in this magazine which reflects the back ground preparation work and the fun they had doing this.

- BALARAJU KADA – A Comedy Skit about an aimless youngster living in India and his journey to Australia as a student. The story is about the lifestyle of an overseas student in Australia and funny incident that revolves around him and the skit ends with a meaningful note where one should work hard to attain success in life. This Skit is written by Sri Balakrishna Kondeyapati

  **Participants** – Sri Ajit Kumar Veerapaneni, Sri Srinivas Pallapotu, Sri Kalyan Bodduluri, Sri Sandeep Pagadala, Sri Balakrishna Kondeyapati, Sri Vijay Balineni and Sri Kamal Krishna Buragadda.

- Ghallu Ghallu Gajjalu Singarama – Private Folk song written and sung by Sri Ramachary. Choreographed locally by Smt.Suneeta Karlapudi and Smt.Punyavathi Paturi Team. We will have a seperate article in the next edition of Vahini about this item.

  **Participants** – Chy. Maanvitha Guttikonda, Chy. Sai Sri Pranathi Surapaneni, Chy. Divya Sri Kanagala, Chy. Mahika Bethi, Chy. Nithya Sri Kanagala, Chy. Sai Sahana Pinjala, Chy. Madhusha Kurra and Chy. Sai Sanjana Pinjala

- Telugu Jathi Manadi, Song from Talla Pellama movie – Choreographed by Smt. Ramani Pillalamarri (Telugu Teacher from Eastwood Public School). Youngest group performance. Practiced for couple of weeks including Saturday and Sunday's and finally demonstrated their efforts well on the stage.

  **Participants** – Chy. Meera Lakshmi Pudipeddi, Chy. Sanvi Yalamanchili and Chy. Gnanitha Charlotte Sulagala

- Premratan Dhan Payo song from Premratan Dhan Payo movie – Choreographed by Chy. Diya Balamuri.

  **Participants** – Chy. Disha Balamuri, Chy. Keerthana Peddibhotla, Chy. Lasya Kantamaneni, Chy. Pranavi Parasu and Chy. Samhita Juluru.

- Andela Ravalidi Song from Swarna Kamalam by Smt. Lakshmi Theeratham who needs no introduction. She has learnt dance from her childhood & with a full time professional job, mother of 2 she is continuing to pursue her passion.

Now it is time to acknowledge all of our Sponsors and various teams without their help, Deepavali program would not have been complete and successful.

- Sponsors – Oliver Hume, Belhaven Manor, MoneyGram, Apex Dental, Indaus Immigration, VINS Taxation, TaxNet, Venkat Kantipudi garu – AAS, Swagath, Mirch Masala, Paradise Biryani, Westmead Doctors, Hills Cooling Solutions, Ai Strategic Lawyers, Way2Wealth, Softlabs, GetFit1st, RD Cleaning, Students Cocoon, Select Insurance, Signature Training, Lakshmi Sari House and Navya Jewellery
- Food & Facility- Durga Temple Devasthanam & Paradise Biryani.
- Vanitha Mandali Team Led by Smt. Shoba Vennelaganti
- Help from youth at the AV Room
- Sound System – Sri Rajasekhar
- Snacks – Sri Animireddy Jayarama Reddy
- Video - Sri Ravi Danthurty
- Photo Coverage – Sri Vijay Chennupati and Smt. Nagajyothi Voleti
- Cleaning Services – Sri Prasanth Desam
- Hall Decorators – Balloons & Blossoms
- Reception Desk manned by Dr. Ravi Seethamraju, Sri Srinadh Khandavalli, Sri Gopi Krishna Raghavulu and Sri Rambabu Matta
- Online Payment arrangement & Management by Sri Venkat Tallapragada,
- Flowers and Bouquets – Sri Vamsi & Smt. Neeraja Namburi
- Shawls for Falicitation – Smt. Uma Abbineni
- Kolam – Smt. Prasanna Vedantam
- All the Team of Ladies and Men who helped Serving Dinner and back stage assistance

And our EC extends their appreciation to every other person who has extended their support to the program even if I have not named them directly or indirectly.

Thank you once again for coming together to be part of Deepavali Celebrations.

Vani Motamarri

Secretary, Sydney Telugu Association

TELUGU ASSOCIATION INC SYDNEY

# తెలుగు అసోసియేషన్. సిడ్నీ

## తెలుగు బడి

తెలుఁగ దేల యన్న దేశంబు దెలుఁగేను

తెలుఁగు వల్లభుండఁ దెలుఁగొకండ

యెల్ల నృపులు గొలువ నెరుఁగవే బాసాడి

దేశభాషలందుఁ దెలుఁగు లెస్స

\- శ్రీ కృష్ణదేవరాయ

మీ పిల్లలకు తెలుగు నేర్పించాలనుకుంటున్నారా...

మీకు ఇదే సువర్ణావకాశము ....

సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారిచే నిర్వహించబడుతున్న తెలుగు బడులు ఇప్పుడు మీ అందరి సౌకర్యార్థం నాలుగు సబర్బ్స్ లో నిర్వహించబడుతున్నాయి. ఈ తెలుగు బడులలో మీ పిల్లలకు తెలుగు వ్రాయడం, చదవడం ఆసక్తిదాయకంగా నేర్పుతారు. NSW Federation of Community Language Schools వారి సూచనల అనుసారం, ఇక్కడి పిల్లలకు సులభ రీతిలో తెలుగు నేర్పడానికి వీలుగా ప్రత్యేక పాఠ్యపుస్తకములు రూపొందించి ప్రచురణ చేసారు. ఇవి పిల్లలకు క్లాసు వర్క్ మరియు హోం వర్క్ చేయడంలో ఎంతో సహకరిస్తాయి.

మరిన్ని వివరాల కొరకు ఈమెయిలు ద్వారా teluguschool@sydneytelugu.org లేదా ec@sydneytelugu.org ను సంప్రదించండి.

| | |
|---|---|
| **Darcy Road Public School**<br>98A Darcy Rd, Wentworthville NSW 2145<br>**Teacher: Sri Srinivasa Rao Kandru**<br>✉ drteluguschool@sydneytelugu.org<br>☎ **04 70 528 222** | **Eastwood Public School**<br>Rowe St, Eastwood NSW 2122<br>**Teacher: Smt. Ramani Pillalamarri**<br>✉ ewteluguschool@sydneytelugu.org<br>☎ **04 52 319 548** |
| **Holsworthy Public School**<br>36 Infantry Parade, Holsworthy NSW 2173<br>**Teacher: Smt. Kavitha Nampalli**<br>✉ hwteluguschool@sydneytelugu.org<br>☎ **04 00 848 360** | **Strathfield South Public School**<br>457 Liverpool Road, Strathfield NSW 2135<br>**Teacher: Smt. Deepti Tadimati**<br>✉ ssteluguschool@sydneytelugu.org<br>☎ **04 10 262 212** |

కృషితో నాస్తి

దుర్భిక్షం!



మన మాతృభాష మన

పిల్లలకు నేర్పడానికి

మన వంతు కృషి

మనం చేద్దాం!!!

శ్రీ మల్లిక రాచకొండ, కోఆర్డినేటర్ తెలుగు స్కూల్స్



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## డిశంబర్ 2016

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర మార్గశిర శు విదియ నుండి పుష్య శు విదియ వరకు

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & కర్రా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **1** | గురు శు పాడ్యమి 1:30<br>జ్యేష్ఠ 8:6<br>వ 10:22 to 10:31 | | **17** | శని బ తదియ 2:01<br>పుష్యమి 18:42<br>వ 3:31 to 5:02 | |
| **2** | శుక్ర శు విదియ 3:29<br>మూల 10:31 వ 8:55 to 10:31<br>వ 21:02 to 22:47 | | **18** | ఆది బ చవితి 0:15<br>బ పంచమి 23:20 ఆశ్లేష 18:10<br>వ 7:13 to 8:46 | |
| **3** | శని శు తదియ 5:20<br>పూర్వాషాఢ 12:49<br>వ 21:25 to 23:08 | | **19** | సోమ బ షష్ఠి 23:16<br>మఖ 18:29<br>వ 6:19 to 7:57 | |
| **4** | ఆది శు చవితి 6:48<br>ఉత్తరాషాఢ 14:38<br>వ 18:52 to 20:34 | | **20** | మంగళ బ సప్తమి పూర్తి<br>పుబ్బ 19:46<br>వ 2:55 to 4:36 | *Term 4 ends NSW, VIC* |
| **5** | సోమ శు పంచమి 7:51<br>శ్రవణం 16:02<br>వ 20:12 to 21:52 | | **21** | బుధ బ సప్తమి 0:06<br>ఉత్తర 21:41<br>వ 3:33 to 5:16 | |
| **6** | మంగళ శు షష్ఠి 8:26<br>ధనిష్ఠ 17:01<br>వర్జ్యం లేదు | | **22** | గురు బ అష్టమి 1:38<br>హస్త పూర్తి<br>వ 6:57 to 8:43 | |
| **7** | బుధ శు సప్తమి 8:20<br>శతభిషం 17:15 వ 0:17 to<br>1:54 వ 23:31 to 1:06 | | **23** | శుక్ర బ నవమి 3:48<br>హస్త 0:10<br>వ 9:09 to 10:57 | |
| **8** | 8 గురు శు అష్టమి 7:35<br>పూర్వాభాద్ర 16:47<br>వర్జ్యం లేదు | | **24** | శని బ దశమి 6:18<br>చిత్త 3:08<br>వ 9:26 to 11:14 | |
| **9** | శుక్ర శు నవమి 6:04<br>ఉత్తరాభాద్ర 15:45<br>వ 1:59 to 3:30 | | **25** | ఆది బ ఏకాదశి 8:54<br>స్వాతి 6:07<br>వ 12:24 to 14:12 | Christmas |
| **10** | శని శు దశమి 3:56<br>రేవతి 13:58<br>వ 2:52 to 4:21 | | **26** | సోమ బ ద్వాదశి 11:28<br>విశాఖ 9:04<br>వ 13:33 to 15:21 | Boxing Day |
| **11** | ఆది శు ఏకాదశి 1:08 శు<br>ద్వాదశి 21:54 అశ్విని 11:40<br>వ 8:03 to 9:30; 20:13 to 21:39 | | **27** | మంగళ బ త్రయోదశి 13:51<br>అనూరాధ 11:59<br>వ 18:10 to 19:56 | |
| **12** | సోమ శు త్రయోదశి 18:23<br>భరణి 9:04<br>వ 19:36 to 21:00 | | **28** | బుధ బ చతుర్దశి 16:00<br>జ్యేష్ఠ 14:31<br>వర్జ్యం లేదు | |
| **13** | మంగళ శు చతుర్దశి 14:44<br>కృత్తిక 6:08<br>వ 20:09 to 21:33 | | **29** | గురు బ అమావాస్య 17:50<br>మూల 16:45<br>వ 15:00 to 16:45 | ● |
| **14** | బుధ శు పూర్ణిమ 11:05<br>రోహిణి 3:10<br>వ 8:7 to 9:33 | ● | **30** | శుక్ర శు పాడ్యమి 19:13<br>పూర్వాషాఢ 18:44<br>వ 3:08 to 4:52 | పుష్యం ప్రారంభం |
| **15** | గురు బ పాడ్యమి 7:33<br>మృగశిర 0:26 ఆరుద్ర 21:55<br>వ 7:57 to 9:23 | | **31** | శని శు విదియ 20:16<br>ఉత్తరాషాఢ 20:16<br>వ 3:15 to 4:57 | |
| **16** | శుక్ర బ విదియ 4:35<br>పునర్వసు 19:55<br>వ 8:55 to 10:23 | *Term 4 ends ACT* | | షణ్ముఖం కుంకుమ రక్తవర్ణం మహామతిం దివ్య మయూర వాహనం\|<br>రుద్రస్య సూనుం సురసైన్యనాథం గుహం సదాహం శరణం ప్రపద్యే\|\| | |

| Sydney | | | Melbourne | | |
|---|---|---|---|---|---|
| Sun | Rise | Set | Sun | Rise | Set |
| 1 | 5:37 | 19:51 | 1 | 5:51 | 20:26 |
| 8 | 5:37 | 19:56 | 8 | 5:51 | 20:32 |
| 15 | 5:38 | 20:01 | 15 | 5:52 | 20:38 |
| 22 | 5:41 | 20:05 | 22 | 5:54 | 20:42 |
| 29 | 5:45 | 20:08 | 29 | 5:59 | 20:44 |

| రాహు కాలం | |
|---|---|
| ఆది. | From 16:30 to 18:30 |
| సోమ. | From 07:30 to 09:30 |
| మంగళ. | From 15:00 to 16:30 |
| బుధ. | From 12:00 to 13:30 |
| గురు. | From 13:30 to 15:00 |
| శుక్ర. | From 10:30 to 12:00 |
| శని. | From 09:00 to 10:30 |

గమనిక:

అన్ని సమయములు AEDT లో ఇవ్వబడెను
బ – బహుళ/కృష్ణ; శు – శుద్ధ;
పూ – పూర్వ; ఉ - ఉత్తర
వ – వర్జ్యం "నుండి" - "వరకు"
తిథి & నక్షత్రం "వరకు"
పూర్తి – తిథి/నక్షత్ర రాత్రి వ్యాప్తి (24 గం)

పంచాంగము దృక్ సిద్ధాంత చిత్ర పక్ష ఆయనాంశ పద్ధతిని గుణించబడినది.

Graphic designer
మల్లిక్ రాచకొండ






Ministry of Youth Affairs and Sports
Government of India

प्रवासी भारतीय दिवस
PRAVASI BHARATIYA DIVAS
7–9 जनवरी 2017 – बेंगलुरू, कर्नाटक
7-9 January 2017- Bengaluru, Karnataka
प्रवासी भारतीय संबंधों के नए आयाम
Redefining Engagement with the Indian Diaspora

Ministry of External Affairs
Government of India

FICCI

# Calling all NRIs & PIOs to Connect, Celebrate & Contribute!
# Participate in the 14th Pravasi Bharatiya Divas Convention
# 7 - 9 January, 2017, Bengaluru, Karnataka

**Programme & Registration: pbdindia.gov.in**
**Pravasi Bharatiya Divas 2017**

**Registrations Open till 7 December, 2016**

## Unique Platform for Overseas Indians

- Opportunity to meet Chief Ministers, Policy Makers, Entrepreneurs, Stakeholders, Corporate Sector
- Explore Business/Investment opportunities
- Delegates can pre book B2B & B2G meetings
- Tap opportunities and platforms for 'Giving back to India'

**Special Registration fees for Groups and Young Overseas Indians**

## Highlights of PBD Convention

- Prime Minister Shri Narendra Modi's address at the inaugural session
- President of India Shri Pranab Mukherjee confers Pravasi Bharatiya Samman Awards (PBSA) 2017
- Minister of External Affairs Smt Sushma Swaraj's address at Youth PBD
- Chief Ministers' participation

## Exhibition

- Flagship programmes of Govt of India
- Opportunities in States for NRIs & PIOs
- Schemes & programmes for NRIs & PIOs
- Corporate India, Public Sector Undertakings
- Indian Craft & Culture Bazaar

## Industrial visits (by Karnataka Udyog Mitra) on 7 & 10 January

- International Tech Park Ltd. & Export Promotion Industrial Park, Whitefield
- NASSCOM Start-up Warehouse, IAMAI Mobile 10x Accelerator, Centre for Excellence for I0T, Domlur
- Bio- Innovation Centre & Infosys, Electronics City
- Aerospace & Precision component manufacturing industries in Hitech, Defence & Aerospace Park




New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000

